## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:91 | సోమవారం అక్టోబరు 27 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# జీఎస్టీ మార్పులు




## అన్ని వర్గాల్లో సంతోషాన్ని నింపాయి: ప్రధాని మోదీ

- ఈ కేఫ్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలను ఇచ్చి ఫుల్ మీల్స్ (భోజనం) తినవచ్చు.
- ఒక కిలో వ్యర్థాలు ఇస్తే - లంచ్ లేదా డిన్నర్ ఏర్పాటు చేస్తారు.
- అర కిలో వ్యర్థాలు ఇస్తే - అల్పాహారం (బ్రేక్‌ఫాస్ట్) ఇస్తారు.
- ఈ కేఫ్‌ను అంబికాపుర్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తోంది.



జీఎస్టీలో మార్పులు ఈ సారి పండుగ సీజన్లో అన్ని వర్గాల్లో సంతోషాన్ని తీసుకువచ్చాయని ప్రధాని మోదీ అభివర్ణించారు. 127వ మన్‌కీ బాత్ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడారు. ఈ సారి సీజన్లో దేశీయ వస్తువుల కొనుగోళ్లు గణనీయంగా పెరిగాయన్నారు. వంట నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించాలని రాసిన లేఖకు సానుకూల స్పందన వచ్చిందని వెల్లడించారు.
"ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపుర్‌లో గార్బేజ్ కేఫ్ వినూత్నంగా పర్యావరణానికి సేవలు అందిస్తోంది. అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలను ఇచ్చి ఫుల్ మీల్స్ తినొచ్చు. మీరు కిలో వ్యర్థాలు ఇస్తే.. లంచ్ లేదా డిన్నర్ ఏర్పాటు చేస్తారు. అదే అర కిలో ఇస్తే.. అల్పాహారం ఇస్తారు. ఈ కేఫ్‌ను అంబికాపుర్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తోంది" అని ప్రధాని అభినందించారు.

కుమురం భీమ్‌కు ప్రధాని నివాళి..

తెలంగాణ పోరాట వీరుడు కుమురం భీమ్‌కు ప్రధాని మోదీ నివాళి అర్పించారు. నిజాం పాలనపై ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. "భారత్‌ను దోచుకోవడానికి బ్రిటిష్ పాలకులు అన్ని మార్గాలను వాడారు. ఆ సమయంలో హైదరాబాద్ ప్రజల ప్రతిస్పందన వీరోచితంగా ఉంది. బ్రిటిష్ వారు నిజాం పాలనను బలపరిచారు. పేదలు, గిరిజనులపై నాడు జరిగిన వేధింపులు వర్ణనాతీతం. ప్రజల భూములను సీజ్ చేశారు.


పేజి 2లో


# మరో స్లీపర్ బస్సులో మంటలు..

## ప్రయాణికులు సురక్షితం



ఆగ్రా–లఖ్‌నవూ ఎక్స్‌ప్రెస్‌వేపై మరో ప్రైవేటు బస్సులో మంటలు చెలరేగాయి. దిల్లీ నుంచి లఖ్‌నవూ మీదుగా గోండా ప్రాంతానికి వెళ్తున్న ఏసీ స్లీపర్ బస్సులో రెవ్రి టోల్ ప్లాజా సమీపంలో ఆదివారం మంటలు చెలరేగాయి. తెల్లవారుజామున 4:45 గంటల ప్రాంతంలో టోల్ ప్లాజాకు 500 మీటర్ల ముందు బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగినట్లు అధికారులు తెలిపారు. దీంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు.


పేజి 2లో


# 'అధికారులే నేరస్థులను రక్షిస్తుంటే..'

## వైద్యురాలి ఆత్మహత్యపై రాహుల్ ఆవేదన



ఓ ఎస్సై తనపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని ఆరోపిస్తూ.. మహారాష్ట్ర లోని సతారా జిల్లాలో ఓ వైద్యురాలు ఆత్మహత్య చేసుకోవడం కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందిస్తూ.. మహారాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులే నేరస్థులను రక్షిస్తుంటే.. బాధితులు ఇక న్యాయాన్ని ఎలా ఆశిస్తారని అసహనం వ్యక్తం చేశారు. ప్రజలను రక్షించాల్సిన పోలీసులే దారుణాలకు పాల్పడితే వారు ఇంకెవరిని ఆశ్రయిస్తారని ప్రశ్నించారు.


పేజి 2లో


# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక..

## సీఎం రేవంత్ ప్రచారం.. షెడ్యూల్ ఇదే




- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్ధమవుతున్నారు.
- ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి టూర్ షెడ్యూల్ ఖరారైంది.


2లో


# మొంథా తుపాను..

## తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి: సీఎం చంద్రబాబు







మొంథా తుపానును ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. తుపాను పరిస్థితులపై ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. రోడ్లు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణ మరమ్మతులు చేపట్టాలన్నారు.
"రాష్ట్రవ్యాప్తంగా 27 వేల సెల్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశాం. విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలి.


పేజి 2లో


## ఎంబీబీఎస్ సీట్లు సాధించిన 16 మంది విద్యార్థులకు తెలంగాణ భవన్‌లో సన్మానం




2లో


## జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో భారత రాష్ట్రసమితి కథ పరిసమాప్తం: తుమ్మల

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో భారత రాష్ట్ర సమితి కథ పరిసమాప్తం కాబోతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశించే ఈ ఉపఎన్నికలో ప్రజలు చారిత్రక తీర్పు ఇవ్వాలని ఆయన కోరారు.




2లో


## దేశ రక్షణ ఎంత ముఖ్యమో..

రైతు రక్షణ కూడా అంతే ముఖ్యం: వెంకయ్యనాయుడు




2లో


## కోస్తా జిల్లాలపై మొంథా తుపాను ఎఫెక్ట్:

### హోం మంత్రి అనిత

అమరావతి: మొంథా తుపాను 28న అర్ధరాత్రి కాకినాడ సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు చెప్పినట్లు ఏపీ హోం మంత్రి అనిత తెలిపారు. దీనిపై గత నాలుగు రోజులుగా సీఎం చంద్రబాబు అప్రమత్తం చేస్తున్నారన్నారు. తుపాను నేపథ్యంలో అప్రమత్తతపై విపత్తుల నిర్వహణ శాఖ అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు.




2లో

# స్ట్రీట్ కార్నర్ మీటింగ్లో మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రచారం

బీఆర్ఎస్ అడ్డగోలుగా దోచుకున్న సొమ్ముతో టీవీలు పేపర్లు పెట్టుకొని తప్పుడు వార్తలు రాస్తున్నాయని ఎట్టి పరిస్థితుల్లో తప్పుడు వార్తలు నమ్మొద్దని లక్షల కోట్ల అప్పులు చేసి తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారు కెసిఆర్ తెచ్చిన 8 లక్షలతో అప్పుతో నెలకు 6500 కోట్లు వడ్డీలే పోతున్నాయని తెలిపారు అడ్డగోలుగా దోచుకుని ప్రజల మీద అప్పులు వడ్డీల బారం మోపారని అయినప్పుడు ఎక్కడ సంక్షేమ ఆగకుండా కొనసాగిస్తున్నాం అని రైతు రుణమాఫీ కోసం 22 వేల కోట్లు ఖర్చు చేశాం అని 22 వేల కోట్లతో నాలుగున్నర లక్షల ఇండ్లను నిర్మిస్తున్నాం అని తెలిపారు ప్రతి ఇంటికి ఐదు లక్షలు ఇస్తున్నాం అని ఉచిత రవాణా, ఉచిత విద్యుత్ ఇస్తున్నాంఅని బిఆర్ఎస్ మాయ మాటలు నమ్మొద్దు ఈ మూడేళ్లే కాదు వచ్చే ఐదేళ్లు కూడా మాదే ప్రభుత్వం అన్నారు తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ మీ ఓటుతో రుణం తీర్చుకోవాలని ప్రధాని పదవిని సైతం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి సోనియాగాంధీ ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు త్యాగం చేశారు త్యాగాల కుటుంబం కాంగ్రెస్అని ఆలోచన చేసి ఓటర్లు ఓటెయ్యండని అన్నారు ఇది జూబ్లీహిల్స్ ఎన్నికే కాదు.. రాష్ట్రము దేశము చూస్తున్న ఎన్నిక టిఆర్ఎస్ బిజెపి కలిసి పని చేస్తున్నాయని పార్లమెంటులో ఎన్నికల్లో... బిజెపికి బీఆర్ఎస్ ఓట్లు వేసి మోడీని ప్రధాని చేసిందిఅందుకే చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ను గెలిపించండని చెప్పారు ఒక్క ఓటు మిస్ అవ్వకుండా నవీన్ యాదవ్ కు వేయండని స్థానిక అభ్యర్థి నవీన్ యాదవ్ ఓటీసీ గెలిపించాలని నాటి నుంచి నేటి వరకు ఈ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ విశేష కృషి చేసిందని తెలిపారు

## బ్యాలెట్ యూనిట్ లకు ర్యాండమైజేషన్

జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల నిర్వహణకు ఉపయోగించే బ్యాలెట్ యూనిట్ (సప్లిమెంటరీ) లకు ర్యాండమైజేషన్ ఆదివారం చాదర్ ఘాట్ విక్టరీ ప్లే గ్రౌండ్ లో చేపట్టారు.

నోటా తో కలిపి మొత్తం 59 అభ్యర్థులు బరిలో ఉండడంతో ఎన్నికల నిర్వహణకు అదనంగా బ్యాలెట్ యూనిట్ ల అవసరం అయ్యాయి.

డీఈఓ, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక కోసం బ్యాలెట్ యూనిట్ లను కేటాయించారు.

కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు

## సెయింట్ పాల్స్ చర్చ్‌లో...

ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమం



సెయింట్ పాల్స్ చర్చ్‌లో ఆదివారం ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్

సనత్ నగర్ సెయింట్ పాల్స్ చర్చ్‌లో నిర్వహించిన ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి జూపల్లి కృష్ణ రావుపార్లమెంట్ సభ్యుడు మల్లు రవి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు..లిబి వీరందరూ యేసు క్రీస్తు సన్నిధిలో ప్రార్థనలు అర్పించి, దేవుని ఆశీర్వాదాలు పొందారు. సమాజంలో సౌభ్రాతృత్వం, శాంతి, సేవా భావం విస్తరించాలని ప్రార్థించారు..బిలి బిఈ సందర్భంగా చర్చ్ ఫాదర్ మరియు క్రైస్తవ సంఘ నాయకులు అతిథులను ఆత్మీయంగా స్వాగతించి, పవిత్ర జలంతో ఆశీర్వదించి నవీన్ యాదవ్ భారీ మెజారిటీ తో గెలవాలని దేవుని ప్రార్థించారు..

## కాంగ్రెస్ పార్టీనే ప్రజలకు న్యాయం చేస్తుంది



జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ డివిజన్ మధుర నగర్ కాలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ స్థానిక నాయకులు డివిజన్.. అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ు ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కట్టుబడి పనిచేసే కాంగ్రెస్ పార్టీనే ప్రజలకు న్యాయం చేస్తుందని తెలిపారు.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారిని భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

## ముంచుకొస్తున్న 'మొంథా' తుపాను

విశాఖపట్నం: బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం మరింత బలపడుతోంది. గడిచిన 6 గంటల్లో ... గంటకు 5 కి.మీ వేగంతో కదులుతోంది. విశాఖకు దక్షిణ ఆగ్నేయంగా .. 820 కి.మీ, కాకినాడకు ఆగ్నేయంగా 810 కి.మీ దూరంలో తీవ్ర వాయుగుండం ఉన్నట్టు విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు చెబుతున్నారు. రాగల 12 గంటల్లో ఇది తుపానుగా మారే అవకాశం ఉందని ప్రకటించారు.

ఇవాళ రాత్రి నుంచి తీరం వెంబడి గాలుల తీవ్రత పెరిగింది. గంటకు 35 నుంచి 55 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తున్నాయి. సోమవారం గాలుల తీవ్రత 55 నుంచి 75 కి.మీ వరకు పెరుగుతుందని భావిస్తున్నారు. రాయలసీమ, కోస్తాంధ్రలోని ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదవుతున్నాయి. రేపు, ఎల్లుండి చాలా జిల్లాలకు ఇప్పటికే వాతావరణశాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. తీవ్ర వాయుగుండం తుపానుగా

# కోస్తా జిల్లాలపై మొంథా తుపాను ఎఫెక్ట్:

**మొదటి పేజీ తరువాయి**

100కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్న తరుణంలో అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

భారీ హోర్డింగ్‌లను ముందుగానే తొలగిస్తున్నట్లు చెప్పారు. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా చర్యలు తీసుకున్నామన్నారు. సాధ్యమైనంత వరకు ఆస్తినష్టం తగ్గించే విధంగా చూస్తున్నామన్నారు. సాంకేతికతను వినియోగించుకుంటూ తుపాను సహాయక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. 6 ఎన్డీఆర్ఎఫ్, 13 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు చెప్పారు. కోస్తా జిల్లాలన్నింటిపైనా తుపాను ప్రభావం చూపే అవకాశం ఉందని, కాకినాడ పరిధిలోని 6 మండలాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని చెప్పారు. అవసరమైతే ప్రజలను తరలించేందుకు హెలికాప్టర్లను కూడా సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

**అధికారులంతా అందుబాటులో ఉండాలి: అనగాని**

మొంథా తుపాను దృష్ట్యా రెవెన్యూ అధికారులను మంత్రి అనగాని సత్యప్రసాద్ అప్రమత్తం చేశారు. నాలుగు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికలతో ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులంతా క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. తుపాను నేపథ్యంలో అంబేడ్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా ముందస్తు రక్షణ ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ ఆర్ మహేశ్‌కుమార్ వెల్లడించారు. జిల్లాలో 90 కి.మీ పరిధిలో సముద్రతీర ప్రాంతం ఉందని ప్రతి మూడు కిలోమీటర్లకు ఒక వాచ్‌పాయింట్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించుతున్నామన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 28, 29 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించినట్లు చెప్పారు.

**అప్రమత్తమైన కాకినాడ యంత్రాంగం**

మరోవైపు దూసుకొస్తున్న మొంథా తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కాకినాడ జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఉప్పాడ కొత్తపల్లి మండలంలో తీర ప్రాంత గ్రామాలపై తుపాను తీవ్ర ప్రభావం చూపనున్న నేపథ్యంలో స్థానికులతో అధికారులు సమావేశం నిర్వహించారు. కాకినాడ ఆర్టీవో మధుబాబు, పిఠాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పీడీ చైత్ర వర్షిణి ఆధ్వర్యంలో స్థానిక మత్స్యకారులతో సమావేశం నిర్వహించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని, బోట్లను సురక్షితంగా ఒడ్డుకు చేర్చాలని కోరారు. మండలంలో 27 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తీర ప్రాంత వాసులను ఆయా పునరావాస కేంద్రాలకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం క్షేత్రస్థాయిలో తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆర్డీవో మల్లిబాబు అధికారులతో చర్చించారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో భారత రాష్ట్రసమితి కథ పరిసమాప్తం: తుమ్మల

**మొదటి పేజీ తరువాయి**

కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా వెంగళరావునగర్ డివిజన్‌లో మంత్రి తుమ్మల ప్రచారం నిర్వహించారు. భారత రాష్ట్రసమితి పాలనలో విధ్వంసం జరిగిందని, ఈ ఉప ఎన్నికలో ఆ పార్టీ కుయుక్తులను తిప్పికొట్టాలని తుమ్మల పిలుపునిచ్చారు. మినీ ఇండియా లాంటి హైదరాబాద్ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి విజనరీగా పని చేస్తున్నారని, జూబ్లీహిల్స్ ఓటర్లంతా సీఎంకు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. స్థానికుడిగా, ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించడం ద్వారా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తుమ్మల తెలిపారు.

## మూడో ప్రపంచ తెలుగు మహాసభలు.. జస్టిస్ ఎన్వీ రమణకు ఆహ్వానం



హైదరాబాద్: ఆంధ్ర సారస్వత పరిషత్ – ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో మూడో ప్రపంచ తెలుగు మహాసభలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని కోరుతూ భారత సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణకు ఆహ్వానం అందజేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ఆయన్ను డా. గజల్ శ్రీనివాస్, మా శర్మ కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. వచ్చే ఏడాది జనవరి 3 నుంచి 5వ తేదీ వరకు గుంటూరులోని అమరావతి శ్రీ సత్యసాయి స్పిరిచ్యువల్ సిటీ ప్రాంగణం (హైవే)లో నందమూరి తారకరామారావు వేదికపై ప్రపంచ మూడో తెలుగు మహాసభలను నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా జనవరి 4వ తేదీన ఉదయం నిర్వహించే 'తెలుగు వైభవ సభ'కు జస్టిస్ ఎన్వీ రమణను ముఖ్య అతిథిగా ఆహ్వానించగా.. తమ ఆహ్వానానికి ఆయన ఎంతో సానుకూలంగా స్పందించారని ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు.

## ఫీజు బకాయిలు చెల్లించకపోతే నవంబరు 3 నుంచి కళాశాలలు బంద్: రమేశ్‌బాబు



హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని ఇంజినీరింగ్‌తో పాటు ఇతర వృత్తి విద్యా కళాశాలలు నవంబరు 3 నుంచి బంద్ పాటిస్తామని తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మన్ రమేష్ బాబు తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వకపోవడంతో కాలేజీలు నడిపే పరిస్థితుల్లో లేమన్నారు. రూ.1200 కోట్ల బకాయిలు చెల్లిస్తామని కేవలం రూ.300 కోట్లు మాత్రమే ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు.

"మంత్రులు మాకు సహకరించడం లేదు. నవంబరు 1 లోపు రూ.900 కోట్లు విడుదల చేయాలి. మిగిలిన బకాయిలపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. నవంబరు 1న రూ.900 కోట్లు విడుదల చేయకపోతే.. 3 నుంచి నిరవధిక బంద్ చేస్తాం. నవంబరు 10వ తేదీ లోపు 2లక్షల మందితో సమావేశం నిర్వహిస్తాం. ప్రభుత్వ వైఖరికి అనుగుణంగా మా నిరసన కార్యక్రమాలు ఉంటాయి. ఫీజురీయింబర్స్ మెంట్ బకాయిలు అడిగినప్పుడే ప్రభుత్వ విచారణలు ఉండకూడదు. వాళ్ల స్వార్థం కోసం మమ్మల్ని భయపెడితే ఊరుకోం. ఒక్క పోలీసును కూడా కాలేజీలోకి అనుమతించం" అని వివరించారు.

## జీఎస్టీ మార్పులు అన్ని వర్గాల్లో సంతోషాన్ని నింపాయి: ప్రధాని మోదీ

**మొదటి పేజీ తరువాయి**

అలాంటి కష్టకాలంలో 20 ఏళ్ల కుర్రాడు ఆ అన్యాయాలకు ఎదురొడ్డి నిలబడ్డాడు.

అతడి పేరు చెప్పబోయే ముందు.. ఆ కుర్రాడి వీరత్వం గురించి తెలుసుకోండి. నాటి రోజుల్లో నిజాంపై ఒక్కమాట మాట్లాడటం కూడా నేరమే. కానీ, ఆ కుర్రాడు నిజాం అధికారి సిద్ధిఖీని బహిరంగంగానే సవాల్ చేశాడు. అతడిని మట్టుబెట్టాడు. అరెస్టును తప్పించుకొన్నాడు. అక్కడి నుంచి అతడు అస్సాం చేరుకొన్నాడు. ఆ యువ వీరుడి పేరు కుమురం భీం. ఆయన జయంతిని అక్టోబర్ 22న నిర్వహించారు. కేవలం 40 ఏళ్లే బతికినా.. ప్రజలపై చెరగని ముద్ర వేశారు. నిజాంకు చాలా కాలంపాటు సవాలుగా నిలిచారు. 1940లో నిజాం సైనికులు ఆయన్ను హత్య చేశారు. ఆయన గురించి తెలుసుకునేందుకు యువత వీలైనంత ప్రయత్నించాలని కోరుతున్నాను" అని మోదీ అన్నారు.

## మరో స్లీపర్ బస్సులో మంటలు..

**మొదటి పేజీ తరువాయి**

వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ ప్రయాణికులందరినీ కిందకు దించేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక బృందాలు ఘటనా స్థలానికి చేరుకొని..మంటలు ఆర్పివేశారు. బస్సులో ఉన్న దాదాపు 39 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. మొదట బస్సు చక్రంలో ప్రారంభమైన మంటలు వాహనంలోని మిగిలిన భాగాలకు వ్యాపించినట్లు డ్రైవర్ జగత్ సింగ్ తెలిపాడు. ప్రమాదం విషయం తెలుసుకున్న ప్రైవేటు బస్సు యాజమాన్యం ప్రయాణికులకు మరోబస్సును ఏర్పాటు చేసింది. బస్సుకు మంటలు అంటుకోవడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## 'అధికారులే నేరస్థులను రక్షిస్తుంటే..'

**మొదటి పేజీ తరువాయి**

వైద్యురాలి ఆత్మహత్య ను ప్రభుత్వ హత్యగా అభివర్ణించారు. న్యాయంకోసం పోరాటంలో మృతురాలి కుటుంబసభ్యులకు తాము మద్దతుగా నిలబడతామన్నారు.

వైద్య పరీక్షలకు తీసుకురాకుండానే నిందితులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలంటూ పోలీసులు, అధికారులు, ఎంపీ వైద్యురాలిని బెదిరించడం వంటి చర్యలు అక్కడి ప్రభుత్వ వ్యవస్థలోని అవినీతికి నిదర్శమని రాహుల్ అన్నారు. అటువంటి నేరస్థులు పెట్టిన హింసలకు వైద్యురాలు బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. భాజపాతో సంబంధమున్న కొందరు వ్యక్తులు కూడా అవినీతికి పాల్పడాలని వైద్యురాలిని బెదిరించారన్నారు.

ఆత్మహత్యకు ముందు 26 ఏళ్ల వైద్యురాలు రాసిన సూసైడ్ నోట్ ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు శనివారం నిందితులు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ప్రశాంత్ బంకర్, ఎస్సై గోపాల్ బదానేలను అరెస్టు చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు, బాధితురాలు ఇద్దరూ బంధువులేనని దర్యాప్తులో తేలిందని అధికారి ఒకరు తెలిపారు. ఎంపీపై ఆమె చేసిన ఆరోపణలపై విచారణ కొనససాగుతోందన్నారు. కాగా ఈ ఆత్మహత్య మహారాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది.

## మొంథా తుపాను.. తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి: సీఎం చంద్రబాబు

**మొదటి పేజీ తరువాయి**

జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వాహనాలు సిద్ధం చేశాం. రాష్ట్రవ్యాప్తంగా 851 జేసీబీలు, 757 క్రేన్లు అందుబాటులో ఉంచాం. ప్రజల ఆస్తి, ప్రాణ, మౌలిక సదుపాయాల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకోవాలి. తుపాను తీవ్రతను బట్టి విద్యాసంస్థలకు కలెక్టర్లు సెలవులు ప్రకటించాలి. డ్రోన్ల ద్వారా సహాయక చర్యలు చేపట్టాలి. బోట్లను సముద్రంలోకి వెళ్లనివ్వరాదు. ఎస్ఎంఎస్ అలర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు పంపాలి. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించి అందుకు అనుగుణంగా కార్యాచరణ అమలు చేయాలి" అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## దేశ రక్షణ ఎంత ముఖ్యమో..

### రైతు రక్షణ కూడా అంతే ముఖ్యం: వెంకయ్యనాయుడు

**మొదటి పేజీ తరువాయి**

వ్యవసాయం, అనుబంధరంగాల్లో రాణిస్తున్న వారికి రైతు నేస్తం పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. ఈ దేశంలో 58శాతం మంది వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలపైన ఆధారపడి ఉన్నారని గుర్తు చేశారు. రైతులకు చేదోడుగా, తన వంతు కర్తవ్యంగా రెండు దశాబ్దాలకు పైగా 'రైతు నేస్తం' మాసపత్రిక ద్వారా సేవలందిస్తున్న యడ్లపల్లి వెంకటేశ్వరరావును వెంకయ్యనాయుడు అభినందించారు. "జీవితంలో ఇతరుల కోసం పనిచేసే వారే అన్నదాతలు. దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతలను ఎప్పుడూ మర్చిపోకూడదు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా సరైన వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. అప్పుడే వ్యవసాయం నిలబడుతుంది. రైతు శ్రమకు సరైన న్యాయం జరిగే విధంగా మన వ్యవస్థలో మార్పులు తేవాల్సిన అవసరముంది" అని వెంకయ్య నాయుడు అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీట్లు సాధించిన 16 మంది విద్యార్థులకు తెలంగాణ భవన్‌లో సన్మానం

**మొదటి పేజీ తరువాయి**

హైదరాబాద్: మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కేసీఆర్ తెలంగాణలో 204 మైనారిటీ గురుకులాలను ఏర్పాటు చేశారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జహీరాబాద్ పరిధిలో ఉన్న మైనారిటీ గురుకులాల నుంచి ఎంబీబీఎస్ సీట్లు సాధించిన 16 మంది విద్యార్థులకు తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావుతో కలిసి ఆయన సన్మానించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,022 గురుకులాలను కేసీఆర్ ఏర్పాటు చేశారని, నేడు వాటి నుంచి ఎంతో మంది విద్యార్థులు డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లుగా తయారవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో 34 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామని, కేవలం జహీరాబాద్ నుంచే 16 మంది ఎంబీబీఎస్ సీట్లు సాధించడం గర్వంగా ఉందని తెలిపారు. మైనార్టీ గురుకులాల్లో ఫలితాలు ఎంతో గొప్పగా ఉన్నాయనడానికి ఈ 16 మంది విద్యార్థులే నిదర్శనమని కేటీఆర్ అన్నారు.

## ఈ నెల 27న ఈసీ ప్రెస్‌మీట్.. దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్'పై కీలక ప్రకటన!

బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కు ఎన్నికల సంఘం సిద్ధమైంది. ఈ నెల 27న సాయంత్రం 4.45 గంటలకు మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించింది. తొలిదశలో భాగంగా 10–15 రాష్ట్రాల్లో 'ఎస్ఐఆర్' నిర్వహణపై సోమవారం ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. వచ్చే ఏడాది ఎన్నికలకు వెళ్లనున్న తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిలు ఈ జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది.

'ఎస్ఐఆర్' కార్యక్రమానికి రాష్ట్రాల సీఈవోలు సన్నద్ధం కావాలని కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ఆదేశించిన విషయం తెలిసిందే. దిల్లీలో నిర్వహించిన సీఈవోల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ ఈ మేరకు సూచనలు జారీ చేశారు. 'ఎస్ఐఆర్'పై అనుమానాలను నివృత్తి చేశారు. అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో పరిస్థితులను తెలుసుకున్నారు. దేశంలోని చాలావరకు రాష్ట్రాలు 2002–04 మధ్యకాలంలో ఓటరు జాబితాల సమగ్ర సవరణ చేపట్టాయి.

# అశ్వారావుపేట మండలలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పర్యటన

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని సూచన

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.**

అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదివారం అశ్వారావుపేట మండల పరిధిలో విస్తృత పర్యటన చేపట్టారు. ప్రజలతో మమేకమవుతూ పలు అభివృద్ధి పనుల స్థితిగతులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎమ్మెల్యే మొదట ఇందిరమ్మ హౌసింగ్ స్కీమ్ కింద నిర్మాణంలో ఉన్న ఇళ్లను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. అనేక ప్రాంతాల్లో లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి. ప్రతి లబ్ధిదారు తమ ఇళ్ల నిర్మాణాన్ని నిర్ణీత



గడువులోపు పూర్తి చేయడం అత్యవసరం. నిధుల జాప్యం లేదా సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే మండల అధికారులను సంప్రదించాలి” అని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ం “ప్రతి పేద కుటుంబం తలదాచుకునే ఇల్లు కలిగి ఉండాలనే దృష్టితో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. అందుకే అధికారులు, ప్రజలు కలిసి సమయానికి పనులు పూర్తి చేయాలి. ఏ క్షేత్ర స్థాయిలోనైనా నిర్లక్ష్యం ఉండకూడదు” అని స్పష్టం చేశారు. తరువాత ఆయన ఉసిర్లగూడెం మరియు వినాయకపురం గ్రామాల్లో జరిగిన వివిధ శుభకార్యక్రమాల్లో పాల్గొని ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడారు. స్థానికులు ప్రస్తుత గ్రామాభివృద్ధి అంశాలను ప్రస్తావించగా, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం దొంతికుంట గ్రామంలోని నూకాలమ్మ అమ్మవారి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ పునర్నిర్మాణం, ప్రాంగణ అభివృద్ధి విషయాలపై ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు. దేవాలయ అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తుమ్మ రాంబాబు, ఆకుల శ్రీను, మిండ హరిబాబు, పసుపులేటి సుబ్బారావు, ముళ్ళపూడి వెంకటే శ్వరావు, గుమ్మల్ల విజయ్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి చింతకాయల రాముఆధ్వర్యంలో నాగన్న గారి ఆరోగ్యం బాగుండాలని అమ్మవారి గుడిలో పూజలు నిర్వహించారు

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 27 సూర్యాపేట జిల్లా**



హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవికుమార్ ఇటీవల హైదరాబాదులో నాగోల్ లోని దున్నపోతు దాడిలో గాయపడ్డ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్ త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని హుజూర్నగర్ పట్టణంలోని ముత్యాలమ్మ పోచమ్మ తల్లి గుడిలో చింతకాయల రాము ఆధ్వర్యంలో పూజలు నిర్వహించినారు మాజీ కౌన్సిలర్ రంగమ్మ చింతకాయల రాము అమ్మవారికి నిమ్మకాయ దండలతో పూలమాలలతో కొబ్బరికాయ కొట్టి నాగన్న ఆరోగ్యం బాగుండాలని త్వరగా కోలుకోవాలని పూజలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఐ ఎన్ టి యు సి నాయకుడు టైల్స్ మేస్త్రి భూపతి శ్రీను చిలక రాజు సైదులు భూపతి సిద్దు ఏ రామారావు మేస్త్రి ఎల్లయ్య గోపి పిట్టల ఉప్పి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# నాగారం యువకుడి ఘన విజయం సబ్ రిజిస్ట్రార్‌గా ఎంపిక

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి (అక్టోబర్ 26 )**



తల్లిదండ్రుల సన్మానం గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది కోనరావుపేట మండలంలోని నాగారం గ్రామానికి చెందిన యువకుడు ఐలేని పజ్వాన్ రావు గ్రూప్ పరీక్షల్లో అర్హత సాధించి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసర్‌గా ఎంపిక కావడంతో గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు బంధుమిత్రులు కలిసి పజ్వాన్ రావును ఘనంగా సత్కరించారు అలాగే ఆయన తల్లిదండ్రులు ఐలేని ఆనంద్ రావు శోభ దంపతులను కూడా గ్రామస్థులు సన్మానించి అభినందనలు తెలిపారు పజ్వాన్ రావు నిరుపేద కుటుంబానికి చెందినవాడు ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా పట్టుదలతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగాడు.

# ఉచితకంటి శాస్త్ర చికిత్సలు పూర్తిచేసి కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఆరు 6 వారాలు ఎలా వ్యవహరించాలో తెలియ చేసిన పుష్పగిరివైద్య సిబ్బంది.

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 26 బ్యూరో చీఫ్**

భద్రాచలంలైన్స్ క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, జీయర్ మఠం ఇతర స్వచ్ఛంద సంస్థల సహకారంతో సికింద్రాబాద్ వెస్ట్ మారేడుమిల్లి వద్ద ఉన్న పుష్పగిరి కంటి ఆసుపత్రి లో శస్త్ర చికిత్స చేయించుకున్న సుమారు100వందమంది పేషెంట్స్ కు ఆరువారాలపాటు పాటించవలసిన నిబంధనలను ఆపరేషన్ చేయించుకున్న వారికి పుష్పగిరి హాస్పటల్ వైద్య సిబ్బంది తెలియజేశారు. అక్టోబర్ 24 వ తేదీ నుండి వైద్యచికిత్సలు చేయించుకున్న వారికి 25వ తేదీ





శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించారు. తదనంతరం కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఈ 6 వారాలకు ఉచితంగా మందులు అందజేశారు. 26వ తేదీ డిశ్చార్జి చేయగా, మారుతి నర్సింగ్ కాలేజ్ భద్రాచలం వారి వాహనంలో వారి వారి గ్రామాలకు బయలుదేరి వెళ్లారు. ఈ పేషెంట్స్ లో కరీంనగర్ జిల్లా నుండి వచ్చిన వారు కూడా ఉన్నారు. ఉచిత శస్త్ర చికిత్సలు నిర్వహింపజేసిన సంస్థలకు, పుష్పగిరి ఆసుపత్రి సిబ్బందికి ఆపరేషన్లు నిర్వహించుకున్న వారు ధన్యవాదాలు తెలియజేశారు.

# భీమారం మండల ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఎడ్ల ప్రభాకర్ ఎన్నిక

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26:**



భీమారం మండల ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఎడ్ల ప్రభాకర్ ను ఎన్నుకున్నట్లు మంచిర్యాల జిల్లా ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడు బోర్లకుంట శంకర్ తెలిపారు, మంచిర్యాల జిల్లా ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడు బోర్లకుంట శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆటో ప్రణాళిక జేఏసీ కమిటీ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పొట్ట మధుకర్, చెల్ల విక్రం, ఆదేశాల మేరకు కమిటీని నియమించడం జరిగిందని, ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి ఆటో కార్మికులను ఆదుకోవాలని అన్నారు, భీమారం మండల ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎడ్ల ప్రభాకర్ మాట్లాడుతూ ఆటో కార్మికులు నేడు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఆటో కార్మికుల హక్కులకై పోరాడడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో భీమారం మండల ఆటో డ్రైవర్ లు పాల్గొన్నారు

# సేవారంగంలో విశేష సేవలు అందించి నందుకే అంతర్జాతీయ స్థాయి అవార్డు.....

- సమాజ సేవలో నున్న ఆత్మసంతృప్తి మరెక్కడా లేదు.
- ఆసియా అంతర్జాతీయ సంస్కృతి, రీసర్చ్ అకాడమీకి నా కృతజ్ఞతలు.
- సేవారంగంలో రైతులకు మహిళలకు , విద్యార్థులుకు, విశేష సేవలు చేరివేత.
- ఆ సంస్థ సీఈఓ, డిఎం, నర్సింమూర్తికి, అవార్డు ,జ్ఞాపిక, పత్రం, లు అందజేత.
- కుసుమగిరి రైతు ఉత్పత్తి సంస్థలు సేవలు అమోఘం.
- అంకిత భావం, సామాజిక సేవలే హనరుబుల్ డాక్టరేట్, ఎక్సలెంట్ అచీవ్మెంట్ ఎంపికకై అవార్డులు సాధ్యం....

**కుందుర్పి, అక్టోబర్ 26, జనసముద్రం న్యూస్.**

మలయనూరు గ్రామిణ వాసిగా జన్మించి, కుసుమగిరి రైతు ఉత్పత్తి సంస్థ ఏర్పాటు చేసి




ఎలాంటి ఫలితాన్ని ఆశించకుండా నిస్వార్థంగా రైతులకు, మహిళలకు, విద్యార్థులుకు విశేష సేవలను చేరవేసినందుకే ,నా సేవాలును గుర్తించి, అంకితభావం కృషితోనే అరుదైన అంతర్జాతీయ స్థాయి అవార్డు గౌరవం, గుర్తింపు దక్కిడం సాధ్యంని ,ఆ సంస్థ సీఈఓ, డిఎం నర్సింమూర్తి పేర్కొన్నారు. ఆదివారం మన దేశంలో తమిళనాడు రాష్ట్రం లోని హెసూరు పట్టణంలో సమాజిక రంగంలో తన సేవలను గుర్తించి, ఆసియా అంతర్జాతీయ సంస్కృతి రీచర్చ్ విశ్వ విద్యాలయం అకాడమీ ఆధ్వర్యంలో సామాజిక సేవా వేత్త అయిన డి,యం, నరసింహ మూర్తి కి హనోరబుల్ డాక్టరేట్ అవార్డు, ఎక్సలెంట్ అచ్చివ్ మెంట్ అవార్డు లును డాక్టరేట్ పత్రం, జ్ఞాపిక లును అంద జేసి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ. తాను చిన్న తనంలోనే ఉన్నత విద్య అభ్యసించి, జనులుకు సేవారంగంలో సేవలు అందించాలని సంకల్పంచిన్నారు. హెసురులోని అంతర్జాతీయ సదస్సు వేదికలో తన సామాజిక సేవా, అంకితభావంతోను గుర్తించడం, డాక్టరేట్ ఎక్సలెంట్ అవార్డు




జ్ఞాపిక లు దక్కడం చాలా గర్వంగా ఉందన్నారు. తద్వారా సేవారంగంలో ఉన్న సంతృప్తి మరెక్కడా లేదు. సేవారంగంలో నేటి నుంచి భవిష్యత్తులో మరిన్ని సేవలు చేరవేస్తానని తెలిపారు. తన సేవలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు, గౌరవం లభించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. నిర్వాహకులు తన సి,యస్,సి సేవలు ను అమెఘంని కితాబు ఇచ్చారు. అదేవిధంగా ఆలిండియా పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా, ఉంటూ జాతీయ అధ్యక్షులు, పిల్ల చంద్రం వారితో కలిసి గురుకుల పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశనని గుర్తు చేశారు. ఆయన సేవాసూర్పి మరెందరికో ప్రేరణకల్గాలని కోరారు. ఆసియా అంతర్జాతీయ స్థాయి సంస్కృతి రీసర్చ్ విశ్వ విద్యాలయం అకాడమీ నిర్వాహకులుకు అవార్డు గ్రహీత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉ అవార్డు గ్రహీతకు మండల పలువురు పౌరులు, జర్నలిస్ట్ ,లు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సేవారంగంలో అందుకోవాలని కోరారు.

# వేములవాడ భీమేశ్వర ఆలయంలో భక్తుల సందడి

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి అక్టోబర్ 26**




కార్తీక మాసం పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లాలో ని వేములవాడ భీమేశ్వరాలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది ఈ పవిత్ర మాసం విశిష్టతను దృష్టిలో ఉంచుకుని భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు అభిషేకాలు ప్రత్యేక పూజలు అన్ని రకాల ఆర్జిత సేవలు ఘనంగా నిర్వహించారు అనేక మంది భక్తులు కోడె మొక్కులను స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు శ్రీ భీమేశ్వర ఆలయంలో కోడె మొక్కులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు ఆలయ అధికారులు భారీ భక్త జనసమూహానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు మరియు ఇతర భద్రతా ఏర్పాట్లు చేశారు.

# కేటీఆర్ పిలుపు మాగంటి సునీత గెలుపు పై దిశానిర్దేశం

**మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 26**

ఈ రోజు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు అధ్యక్షతన గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు, జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపీనాథ్ ని గెలిపించేందుకు పార్టీ నాయకులు సమష్టిగా




కృషి చేయాలని కేటీఆర్ తెలిపారు ఎన్నికల వ్యూహం, బూత్ స్థాయి బలపరచడం, ఓటర్లతో కమ్యూనికేషన్ కొనసాగించడం వంటి అంశాలపై కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో సోమాజిగూడ క్లస్టర్ పరిధిలోని శ్రీనగర్ కాలనీ బూత్ నంబర్లు 303 నుండి 310 వరకు ఇన్‌చార్జిగా ఉన్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే కార్పొరేటర్లు, పార్టీ సీనియర్ నాయకులు మరియు తదితరులు ఈకార్యక్రమంలో హాజరయ్యారు.

# మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 26**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా.. బిజెపి అభ్యర్థి శ్రీ లంకల దీపక్ రెడ్డి కి మద్దతుగా వెంగల్ రావు నగర్ డివిజన్ లో నిర్వహించిన పాదయాత్ర లో పాల్గొన్నారు. కమలం పువ్వు గుర్తుకే ఓటు వేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. గౌతం రావు, పార్టీ నాయకులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి కి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు బహిరంగ లేఖ

- శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,
- గౌరవ ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అమరావతి.

**విషయం: గూగులు డేటా సెంటర్ పై ప్రజలకు వాస్తవాలు చెప్పండి.**

**అయ్యా!**

అమెరికా తరువాత అతిపెద్ద డేటా సెంటర్ రాబోయే ఐదు సంవత్సరాలలో 15 బిలియన్ డాలర్ల (లక్షా 25 వేల కోట్లు) పెట్టుబడితో విశాఖపట్నంలో నెలకొల్పనున్నట్లు ఢిల్లీలో గూగుల్ సంస్థ ప్రతినిధులతో జరిగిన సమావేశం తరువాత మీరు ప్రకటించారు. దానితో పాటు ఏఐ హబ్బ కూడా నెలకొల్పబోతున్నట్లు చెప్పారుసహజంగానే ఇది ప్రజల్లో ముఖ్యంగా విద్యావంతులైన యువతరంలో అనేక ఆశలు రేకెత్తించింది. దీనికోసం 500 ఎకరాలు కేటాయించారు. గూగుల్ అదానీ కనెక్స్, ఏయిర్టెల్ కమ్యూనికేషన్స్ కూడా భాగస్వాములవుతున్నాయి. లక్షా 80 వేలకు పైగా ఉద్యోగాలు లభిస్తాయని ఐటీ శాఖా మాత్యులు నారా లోకేష్ ప్రకటించారు. ఈ విజయాన్ని చూసి ఇరుగు, పొరుగు రాష్ట్రాల వారు అసూయపడుతున్నట్లుగా, ప్రతిపక్ష పార్టీలు ఓర్చుకోలేక విమర్శలు చేస్తున్నట్లు కూడా ప్రచారం చేస్తున్నారు. మీ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న బిజెపి నేతలే అన్ని ఉద్యోగాలు రావని, పర్యావరణానికి నష్టం ఉంటుందని చెప్పక తప్పలేదు. కేంద్ర మంత్రిగా ఉన్న పెమ్మసాని చంద్రశేఖర్ కూడా 5-6 వేల వరకు ఉద్యోగాలు వస్తాయని పరోక్షంగా ఇంకో 30 వేల మందికి ఉపాధి దొరకొచ్చని చెప్పారు. ప్రభుత్వ ప్రచారం దీనికి పూర్తి భిన్నంగా ఉంది. ప్రభుత్వం చెబుతున్నదే వాస్తవం అయితే ప్రతిపక్షాల దుష్ప్రచారం నిలబడదు. దాని గురించి మీరు ఆందోళన పడాల్సిన అవసరం కూడా లేదు. అయితే ఇటీవల మీడియాలో వస్తున్న విభిన్న కథనాలు, వివిధ దేశాల అనుభవాలు పరిశీలిస్తే దీనిపై వాస్తవాలతో నిమిత్తం లేకుండా అతిశయోక్తులతో ప్రచారం జరుగుతున్నట్లు కనిపిస్తున్నది. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని ఈ క్రింది సమస్యలపై ప్రభుత్వం వాస్తవాలు వెల్లడించాలని కోరుతున్నాను. (1) అమెరికా తరువాత అతి పెద్ద డేటా సెంటర్ (1 గిగావాట్) కోసం విశాఖపట్నంలో గూగుల్ అత్యధిక పెట్టుబడి పెడుతున్నట్లు ప్రకటించింది. ఈ డేటా సెంటర్ ద్వారా సముద్ర గర్భం నుండి కేబుల్ కనెక్షన్ల ద్వారా 12 దేశాల అనుసంధానించిన గేట్వేగా ఉ ండబోతున్నది. తద్వారా గూగుల్ వ్యాపారం ప్రపంచమంతటా విస్తరించడానికి విశాఖపట్నం డేటా సెంటర్ దోహదం చేస్తుంది. దీనివల్ల గూగుల్కు ఇబ్బడి ముబ్బడిగా లాభాలు పెరుగుతాయి. కానీ ఆంధ్రప్రదేశ్కి ఏ విధంగా లాభం చేకూరుస్తుంది? (2) గూగుల్ డేటా సెంటర్ కోసం విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం, అనకాపల్లి జిల్లాలోనూ 480 ఎకరాలు కేటాయించారు. ఇందులో పంటలు పండే భూములున్నాయి,



దళితుల అసైన్డ్ భూములున్నాయి. వాటిని తీసుకోవడం ద్వారా రైతులు, కూలీలు ఉపాధి కోల్పోతారు. ఉదా:- తరువాడ గ్రామంలో దళితులు జీవన భృతిని కోల్పోతామంటూ ఆందోళన చేస్తున్న విషయం మీ దృష్టికి వచ్చే ఉంటుంది. సింహాచలం దేవస్థానం క్రింద పంచ గ్రామాల ప్రజలు ఇళ్ళపట్టాలకోసం దీర్ఘకాలంగా పోరాడుతున్నా ప్రభుత్వాలు స్పందించడం లేదు. కానీ అదే ప్రాంతంలో అడవివరంలో గూగుల్ కోసం భూములు కేటాయించారు. ఇదేమి న్యాయం 2019లో మీ ప్రభుత్వం అదానీతో ఒప్పందం చేసుకున్నది. దీని ప్రకారం 70 వేల కోట్ల పెట్టుబడి, లక్ష ఉద్యోగాలు వస్తాయన్నారు. తరువాత వచ్చిన ప్రభుత్వం 2023లో అదానీ కనెక్స్ మరలా ఒప్పందం చేసుకొని డేటా సెంటర్ కోసం 400 ఎకరాలు కేటాయించింది. అందులో 130 ఎకరాలు (రుషికొండ -3 చుట్టూ) కోటి రూపాయల చొప్పున రిజిస్టర్ చేసింది. ఇప్పుడు ఆ భూములన్నీ ఖాళీగా ఉన్నాయి. అదానీ డేటా సెంటర్ పెట్టలేదు. ఉపాధీ కల్పించలేదు. ఇప్పుడు గూగుల్ జాయింట్ వెంచర్ చేస్తున్నారు. ఈ స్థితిలో అదానీకి కేటాయించిన భూముల్ని గూగుల్ డేటా, ఎఐ హబ్బుకోసం కేటాయించాలి. ఆ భూములు ఖాళీగా పెట్టి మరోచోట తిరిగి రైతుల భూములు సేకరించడం సమంజసం కాదు. పైగా అభివృద్ధి పేరుతో ప్రజల మనోభావాలను ముందుకు తెచ్చి నష్టపోతున్న రైతుల నోళ్ళు నొక్కడం సరైంది కాదు. (1) రాష్ట్ర విభజన అనంతరం ఇప్పటివరకు వైజాగ్ ఐటి పార్కు పేరుతో పనోరమ హిల్స్లో 10 కంపెనీలకు పైగా స్థలాలు. కేటాయించారు. ఒక్క కంపెనీ కూడా ప్రారంభంకాలేదు. (3) ఇలాంటి డేటా సెంటర్ ద్వారా 5-6 వేలకు మించి ప్రత్యక్ష ఉద్యోగాలు రావని నిపుణులు చెప్తున్నారు. విశాఖలో ఒక పెద్ద డేటా సెంటర్ను మానిటరింగ్ చేయడానికి, దానికి అనుబంధంగా విద్యుత్, నీళ్ళు వగైరాల సరఫరాకు ఎంతమంది ఉద్యోగులు: అవసరం అవుతారో గూగుల్తో జరిగిన ఒప్పందంలో నిర్దిష్టంగా హామీ ఇచ్చారా? వారు తీసుకునే సిబ్బందిలో ఆంధ్రప్రదేశ్ నుండి ఎంత మందిని తీసుకుంటారు? గత అనుభవాలను బట్టి వివిధ పరిశ్రమల్లో స్థానికులకు చాలా తక్కువ ఉద్యోగాలే లభించాయన్నది వాస్తవం ???? ప్రపంచం అంతటా ఐటి ఉద్యోగాల్లో కోత పడుతోందన్న వాస్తవం మీకు తెలుసు, ఇందులో మన రాష్ట్రం వాళ్ళు కూడా బాధితులుగా ఉన్నారు. ఉదా:- అత్యంత ప్రతిష్టాత్మకమైన బిసిఎస్ గత మూడు మాసాల్లో 20 వేల మంది మధ్యంతర సిబ్బందిని తొలగించింది. కొత్తగా 10 వేల మందిని తీసుకుంటామని ప్రకటించింది. ఎఐ ప్రభావంతో గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్ వగైరా ప్రఖ్యాత కంపెనీలు కూడా సిబ్బందిని తగ్గిస్తున్నాయి. ఈ స్థితిలో ఎఐ హబ్బులో ఎంతమందికి ఉద్యోగాలు వస్తాయో ప్రభుత్వం ఖచ్చితమైన అంచనా వేసిందా? ఉద్యోగ భద్రతకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో వివరించాలని కోరుతున్నాను. వాస్తవాలతో నిమిత్తం లేని లెక్కలు భవిష్యత్తులో యువతరాన్ని మరింత అసంతృప్తికి గురిచేయవా (4) రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చి ఉంటే గూగుల్ లాంటి కంపెనీలు అనేకం వాటంతట అవే వచ్చి ఉండేవి. ఈ పాటికి విశాఖ. సహా రాష్ట్రం మరో అడుగు ముందుకేసి ఉండేది. ఇప్పుడు 22 వేల కోట్లు ఎదురిచ్చి ఆహ్వానించాల్సిన అవసరం వచ్చి ఉండేది కాదు. ఇప్పటికైనా ప్రత్యేకహోదా కోసం పోరాడండి. (5) జి.వో.40లో పేర్కొన్న విధంగా గూగుల్ డేటా సెంటర్కు వివిధ రూపాల్లో 22 వేల కోట్లు రాయితీలిస్తున్నారు. ఇప్పటి వరకు ఇంత పెద్ద మొత్తంలో ఏ కంపెనీకి ఏ ప్రభుత్వమూ ఇవ్వలేదు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఈ రాయితీల ద్వారా రాష్ట్రానికి వస్తున్న లాభం ఎంత? భూములు త్యాగం చేసిన రైతులకు జరుగుతున్న లాభం ఏమిటీ? కనీసం ఈ మొత్తానికి సమానంగా ప్రభుత్వ వాటా ఎందుకు తీసుకోలేదు (6) విశాఖలో అదానీ గూగుల్ డేటా సెంటర్ పెడితే ఒక డిగ్రీ ఉష్ణోగ్రత పెరుగుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇప్పటికే పర్యావరణ మార్పులతో రాష్ట్రం అతలాకుతలం అవుతున్న పరిస్థితుల్లో డేటా సెంటర్ ద్వారా పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం లేదా డేటా సెంటర్కు అవసరమైన 2 వేల మెగా వాట్ల విద్యుత్, రోజుకి 80 ఎంజిడి నీళ్ళు ఎక్కడి నుండి వస్తాయి? దీని ప్రభావం విశాఖ, అనకాపల్లి జిల్లాలపై ఎలా ఉంటుండో పరిశీలించి నిర్ధారణ చేశారా (7) భారతదేశంలోని 140కోట్ల మంది ప్రజలకు సంబంధించిన సమాచారం, ప్రభుత్వ సర్వీసులు దీనితో అనుసంధానించబడతాయి. తద్వారా పడిపోతున్న ఐటి కంపెనీల లాభాలు తిరిగి పుంజుకోవచ్చు. కానీ ప్రజల వ్యక్తిగత, అత్యంత విశ్వసనీయమైన ప్రభుత్వ సమాచారానికి భద్రత ఏమిటి? ప్రయివేటు కార్పొరేట్ కంపెనీలు దీనిని దుర్వినియోగం చేయకుండా ఒప్పందంలో ఏమైనా షరతులు ఉన్నాయా? 2023లో పార్లమెంటు ముందుంచిన వ్యక్తిగత డేటా ప్రైవసీ బిల్లు ఇంత వరకు చట్టరూపం తీసుకోలేదు. బడా బటి కంపెనీల ఒత్తిడితోనే దానిని ఆపి ఉ ంచారు. ఇప్పటికే వాట్సాప్ గవర్నెన్స్ పేరుతో ప్రజలడేటా ప్రైవేటు కంపెనీ చేతుల్లోకి పోతున్నది. గూగుల్ డేటా సెంటర్ల ద్వారా పౌరుల వ్యక్తిగత గోప్యతకు ప్రమాదం రాదా? అనేక దేశాల్లో ప్రభుత్వ డేటా ప్రభుత్వంరంగ సంస్థల ద్వారా నిర్వహిస్తున్నారు. మనదేశంలోనూ సి-డాక్, ఎన్ఐసి వంటి సంస్థలున్నాయి. ఇప్పుడు ప్రయివేటు ఐటి కంపెనీలు లాభాపేక్షతో వాటిని ఆక్రమిస్తున్నాయి. ప్రభుత్వమే అవసరమైన డేటా సెంటర్లు పెడితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ప్రజల, ప్రభుత్వ డేటాకు భద్రతా ఉంటుంది. పై అంశాలను సమగ్రంగా పరిశీలించి నిష్ణాతుల అభిప్రాయాలు, అంతర్జాతీయ అనుభవాలు తీసుకొని ప్రజలకు నష్టంకాని రీతిలో గూగుల్ డేటా సెంటర్పై తుది నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. మన రాష్ట్ర యువతకు ఉద్యోగాలు, ఉద్యోగభద్రతకు కంపెనీల నుండి గ్యారెంటీ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

# దద్దాల వారి వివాహ నిక్షితార్థం వేడుకల్లో పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు





**రాయచోటి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 26**

ఆదివారం రోజు రాయచోటి మదనపల్లి రోడ్డు రైల్వే క్రాసింగ్ నియర్ అంగళ్ళు దగ్గర హర్ష గార్డెన్స్ నందు జరిగిన దద్దాల హరిప్రసాద్ నాయుడు కుమార్తె శ్రీహరిత - జ్ఞానేంద్ర ల వివాహ నిక్షితార్థం వేడుకల్లో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏపీ రాష్ట్ర వడ్డెర సంఘం కార్పొరేషన్ చైర్మన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దుర్గారావు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 26**





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘ కార్పోరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమర దుర్గారావు తన తోటి నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొమెర అనంతరాములు, మాచర్ల పట్టణ బిజెపి అధ్యక్షులు ఓర్సు క్రాంతి కుమార్, దేరంగుల చెన్నకేశవులు, మంజుల వెంకటేశ్వర్లు, ఉప్పుతోళ్ళవెంకటేశ్వర్లు (కొట్టు), ఉప్పుతోళ్ళ దుర్గారావు, కొమెర శ్రీను, వేముల బాలస్వామి, బత్తుల దుర్గారావు, ఉప్పుతోళ్ళ చెన్నకేశవులు, బత్తుల కోటి, బత్తుల మల్లిఖార్జునరావు, దేరంగుల వాసు, దేరంగుల సైదులు, ఉప్పుతోళ్ళ కాశయ్య , మల్లెల శ్రీను, బత్తుల వెంకటేశ్వర్లు, కొమెర వసంతరావు, వేముల వెంకట స్వామి, మంజుల చెన్నయ్య, తిరుమల కొండ, ఆంజినేయులు, బత్తుల వెంకటేష్, మాచర్ల పట్టణ వడ్డెర కులస్తులు పాల్గొన్నారు.

# నూతనంగా ఉపాధ్యాయ వృత్తికి ఎంపికైన వారిని సత్కరించిన మానవతా సంస్థ

**సుండుపల్లె జనసముద్రం న్యూస్ అక్టోబర్ 25**



అన్నమయ్య జిల్లా టి సుండుపల్లె మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నెల వారీ సమావేశంలో పాల్గొన్న మానవతా కుటుంబ సభ్యులు. ఈ సమావేశంలో సుండుపల్లె మండల వాసి విజయవాడ దురదర్శన్ న్యూస్ ఎడిటర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బుక్కే ధర్మా నాయక్ మరియు మెగా డీస్ సి లో ఉపాధ్యాయులుగా ఎంపికయిన సుండుపల్లె మండలానికి చెందిన 14మందిని, సుండుపల్లె మండల వాసి పించా ప్రాజెక్టు ఏ ఈ ఈ నాగేంద్ర నాయక్ లను సత్కరించడమైనది. ఈ సమావేశంలో 60మంది సభ్యులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్త కుంచపు వెంకట స్వామి మృతికి సంతాపం తెలిపిన .మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**రామాపురం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 26**



ఆదివారం మండలంలోని రాచపల్లి గ్రామం, వడ్డేపల్లికి చెందిన టిడిపి కార్యకర్త కుంచపు వెంకటస్వామి ఆకస్మిక మరణానికి సంతాపం తెలిపి, వారి భౌతికకాయానికి నివాళులర్పించిన రాయచోటి నియోజక వర్గ టిడీపీ నాయకులు డా.మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి... ఈ కార్యక్రమంలో మండల మరియు గ్రామ టిడిపి నాయకులు పాల్గొని నివాళులర్పించారు..

# ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకు శ్రీకారం!

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి అక్టోబర్ 26**

చింతలపూడి మండలం, దేశవరం గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సర్పంచ్ భూపతి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు మరియు కైకలూరు మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు జెట్టి గురునాధ రావు , వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి జానకి రెడ్డి , జడ్పీటీసీ శ్రీమతి నీరజ సుధాకర్ , ఎంపీపీ రాంబాబు , లింగపాలెం మండల అధ్యక్షులు శాంతారాం , సర్పంచ్ భూపతి పాల్గొన్నారు. పేదలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో, అలాగే పేద విద్యార్థులకు ఉచిత వైద్యవిద్య అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో వైయస్ జగన్మోహన్రెడ్డి ప్రారంభించిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించే ప్రయత్నాలను



వైయస్ఆర్ సీపీ బలంగా వ్యతిరేకిస్తోంది. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుతో, ప్రజల ఆరోగ్యం విద్యను కాపాడే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, మరియు పలువురు ముఖ్య నేతలు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యదర్శిలు మరియు మండల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు చింతలపూడి మండలం నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

# ఆదాలకు శుభాకాంక్షలు తెలిపిన వింజమూరు నేతలు




రాష్ట్ర మాజీ మంత్రి,నెల్లూరు మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డికి వింజమూరు మండలానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్మదినోత్సవం శు భాకాంక్షలు తెలియజేశారు. ఆదాల ప్రభాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భమును పురస్కరించుకొని నెల్లూరు నగరంలోని ఏపీఆర్ క్యాంపు కార్యాలయానికి చేరుకున్న వింజమూరు జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి,వింజమూరు ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(సొసైటీ)మాజీ ఛైర్మన్ మలిరెడ్డి విజయకుమార్ రెడ్డి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గణపం రమేష్ రెడ్డిలు మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి శాలువా కప్పి బర్త్ డే విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి విలక్షణ రాజకీయాలకు ఆదాల ప్రభాకర్ రెడ్డి పెట్టింది పేరు అని కొనియాడారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన ఒక వరం లాంటి వారన్నారు. ఇలాంటి మహోన్నత వ్యక్తి నిండు నూరేళ్లు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సదరు నేతలు ఆకాంక్షించారు.

# గంగల చెరువు నిండి పొంగిపొర్లిన ఆనందం వెల్లివిరిసిన రైతుల సంతోషం

- మెంతా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండండి - మండల ప్రజలకు సూచించిన తహసిల్దార్ దామోదర్ రెడ్డి

ఒంటిమిట్ట: దాదాపుగా నాలుగు సంవత్సరాల తర్వాత చిన్న కొత్తపల్లి సమీపంలోని గంగల చెరువు నిండి అలుగు పొల్లడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఎండాకాలంలో ఎండిపోయిన చెరువు ఇప్పుడు పొంగిపొర్లడంతో గ్రామస్తులు ఆనందోత్సాహాలతో మునిగిపోయారు. చెరువు నిండిడంతో ప్రజలు గంగమ్మకు కాయ, కర్పూరం, టెంకాయ సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట తాసిల్దార్ దామోదర్ రెడ్డి, ఆర్.ఐ. భాస్కర్ రెడ్డి, గంగల చెరువు నీటి సంఘం చైర్మన్ కట్ట వెంకటరమణ, బొబ్బిలి రాయుడు, విఆర్ఓ నికిత, సుబ్బయ్య , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అధికారులు చెరువు




పరిసర ప్రాంతాలను పరిశీలించి, నీటి మట్టం, ఎగువ ప్రాంతాల ప్రవాహం, చెరువు భద్రత పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, "దాదాపు నాలుగేళ్ల తర్వాత చెరువు నిండడం పట్ల గ్రామ ప్రజల సంతోషం సహజమే. వర్షాలు సమృద్ధిగా కురవడంతో ఈ చెరువు మళ్లీ జీవం పొందింది. ఇబ్రహీంపేట, చిన్న కొత్తపల్లి, గంగ పేరూరు, రాజుగుడిపల్లి తదితర గ్రామాల ప్రజలు ఈ చెరువు ద్వారా లబ్ధి పొందనున్నారు. అయితే బంగాళాఖాతంలో ఏర్పడిన 'మెంతా' తుఫాను ప్రభావం పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి. అవసరమైతే పంటలను రక్షించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలి," అని సూచించారు. నీటి సంఘం చైర్మన్ కట్ట వెంకటరమణ మాట్లాడుతూ, గంగల చెరువు నిండడం వల్ల రైతులకు పంట నీటి అవసరాలు తీరుతాయని, భూగర్భజలాలు పెరుగుతాయని తెలిపారు. గ్రామ పెద్దలు కూడా గంగమ్మ పూజల్లో పాల్గొని చెరువులోని నీటిని ఆశీర్వాదంగా స్వీకరించారు. చెరువు నిండిపోవడంతో రైతుల ముఖాల్లో మళ్లీ చిరునవ్వు మెరిసింది. పంటలతో పల్లెప్రాంతం మళ్లీ పచ్చగా మారే రోజులు వస్తాయన్న నమ్మకంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# గోవింద నామస్మరణలతో మార్మోగిన శ్రీవారి క్షేత్రం.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 26 ద్వారకాతిరుమల ప్రతినిధి.**




ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గోవిందనామాలతో శ్రీవారి క్షేత్ర ఆలయ ప్రాంగణం ఆదివారం మార్మోగింది. ఆలయానికి ఉదయం నుంచి భక్తులు రాకతో భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం సెలవు రోజు కావడంతో వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు.దాంతో క్షేత్ర పరిసరాలు భక్తులతో సందడిగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం ప్రాంతం ,అవినేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్, దర్శనం క్యూ లైన్లు, ప్రసాదం టికెట్లు కౌంటర్లు, కళ్యాణకట్ట, ఉచిత ప్రసాద వితరణ క్యూలైన్లు,భక్తులతో పోటెత్తాయి. నిత్య అన్నదానం లో బారులు తీరిన భక్తులు 3 గంటలు వేచి ఉండి మరి అన్న ప్రసాదం స్వీకరించారు. స్వామివారి నిత్య కళ్యాణం లో 126 జంటలు పాల్గొన్నారు. భక్తులు గోవిందా నామస్మరణలతో ఆలయ పరిసరాలు శోభను సంతరించుకున్నాయి. రాత్రి వరకు క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగింది.. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ వి సత్యనారాయణ మూర్తి అన్ని విభాగాల్లో పర్యవేక్షిస్తూ భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు.

# కృష్ణాజిల్లా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు..

- స్కేటింగ్ పోటీలలో ప్రతిభ కనబర్చిన చిన్నారులు
- గెలుపొందిన స్కేటర్లకు పతకాలు ప్రధానం...

**గన్నవరం : నియోజకవర్గ ఇన్చార్జ్ సురేష్ జన సముద్రం న్యూస్**

కృష్ణాజిల్లా రోలర్ స్కేటింగ్ పోటీలు గన్నవరం మండలం పురుషోత్తపట్నం రోడ్డులోని హరివిల్లు వెంచర్లో నిర్వహించారు. కృష్ణాజిల్లా స్పీడ్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ 2025, దీనిని రోలర్-స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఆర్.ఎస్.ఎఫ్.ఐ), ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ (ఏపీ.ఆర్.ఎస్.ఏ) గుర్తించాయి. ఈ ఛాంపియన్‌షిప్ 2025 అక్టోబర్ 11 నుండి 2025 అక్టోబర్ 13 వరకు జరిగాయి. గన్నవరం కేసరపల్లికి ప్రాతినిధ్యం వహిస్తున్న టీమ్ స్టార్స్ ఆన్ వీల్స్ ప్రతిభ దృఢ సంకల్పానికి అద్భుతమైన ప్రదర్శనగా నిరూపించబడింది. వారి అంకితభావంతో




కూడిన కోచ్ నాని మార్గదర్శకత్వంలో జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న 14 మంది ఉత్సాహభరితమైన స్కేటర్లు, 9 మంది యువ స్కేటర్లు ఈ సందర్భానికి తగినట్లుగా ఎదిగి పోడియం ఫినిషింగ్‌లను సాధించారు. అద్భుతమైన పతకాలను సాధించారు. ఈ పాతకాలను విజయవాడ గాంధీనగర్ లో గల %ూా ా% ఫిలిమ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ హాల్లో విజేతలకు బహుమతులు అంద చేశారు లోని ఈ జట్టు బహుళ విభాగాలలో అత్యుత్తమ ప్రదర్శనలను అందించింది. గట్టి పోటీని ఎదుర్కొని ఈవెంట్ అంతటా నిజమైన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించింది. అనంతరం స్కేటింగ్ లో పాల్గొన్న చిన్నారులు మరియు వారి తల్లి తండ్రులు పోటీలు నిర్వహించిన హరివిల్లు వెంచర్ లో కోచ్ నాని తో కలసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మెడల్స్ గెలిచిన చిన్నారుల తల్లితండ్రులు కోచ్ నానికి కృతజ్ఞతలు తెలిపారు..

**పతక విజేతలు:**

రుషిల్ (రజతం, కాంస్య, కాంస్య), మోక్షిత (బంగారం, వెండి, కాంస్య), ఆరోన్ (రజతం), అర్న (2 కాంస్య), ఆయన్ (బంగారం, కాంస్య), కార్తికేయ (2 కాంస్య), అనన్య (2 రజతం), జ్ఞాన్విక (కాంస్య), శాన్విక (రజతం) పతకాలు సాధించి పలువురు మన్ననలను పొందారు.

# హరిహరపుత్ర దేవస్థానంలో భారీ అన్నదానం



వింజమూరులోని పాతూరు ప్రాంతంలో పోస్టాఫీస్ వీధి ప్రసన్నరెడ్డి నగర్ నందు ఉన్న శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో శివ కేశవులకు అత్యంత ప్రీతిపాత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మాలధారణ భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించారు.నిత్యం అన్నదానం ప్రక్రియలో భాగంగా ఆదివారం నాడు ఉభయ దాతలుగా తనుశ్రీ రిఫ్రిజిరేషన్ విజయవాడ వాస్తవ్యులు అయినటువంటి వల్లెం వెంకటేశ్వరరెడ్డి ఆయన ధర్మపత్ని అఖిలారెడ్డి,కుమార్తె తనుశ్రీ రెడ్డి, కుమారుడులు వ్యవహరించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అత్యధిక అయ్యప్ప మాల ధరించిన స్వాములు,గోవింద స్వాములు,శివ స్వాములు,భవానీ దీక్షపరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్తీక మాసంలో అన్నదానం చేస్తే సకల ఫలాలు సిద్ధిస్తాయని దేవస్థానం చైర్మన్ కరకల మాలకొండారెడ్డి తెలియజేశారు.ఈ నేపథ్యంలో దేవస్థానం సముదాయంలో అన్నదానంతో పాటు ఇత్యాధిక పూజా కార్యక్రమాలను గురుస్వాములు చేబ్రోలు వసంతరావు,మస్తాన్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు.

# యూరియా కార్డు లు పంపిణీ




పేదూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మాజీ మంత్రి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదే ఆశాల మేరకు పేదూరు %ూాజూ% అధ్యక్షులు శ్రీ గూడూరు నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం యూరియా కార్డుల పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమంలో జాఫర్ సాహెబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఛైర్మెన్ సోమిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి మండల వ్యవసాయ అధికారి శిరీష రాణి సొసైటీ పర్సన్స్ మేనాటి శీనయ్య, దేవరాల ప్రవీణ్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొణతం రఘుబాబు, బీజేపీ నాయకులు అన్నం శ్రీనివాసులు, తుల్లూరు జనార్దన్, తెలుగుదేశం నాయకులు మాగుంట రమణారెడ్డి, ఎస్. రేవంత్ రెడ్డి టి.నాగేశ్వరావు, జి.సోమశేఖరరెడ్డి, ఎస్. శివయ్య, బి. నవీన్, రాధాకృష్ణ, రైతు సోదరులు, సొసైటీ సీఈఓ పి వి రమణమూర్తి, జి. సుమంత్, కే. కార్తీక్ పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి కొండంత అండగా నిలుస్తున్న ప్రభుత్వం

- తెలుగుదేశం పార్టీ యువజన విభాగం నేత నాదెళ్ల.వంశీ....

కర్నూలు జిల్లా చినటేకూరు వద్ద గత 3 రోజుల క్రితం జరిగిన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ఘోర ప్రమాద ఘటన శోచనీయం అని తెలుగు యువత విభాగం ప్రతినిధి,జనార్దనపురం తెలుగుదేశం పార్టీ నేత నాదెళ్ల వంశీ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ చాకలికొండ గ్రామ పంచాయితీ పరిధిలోని గోళ్ళవారిపల్లి గ్రామానికి చెందిన గోళ్ళ రమేష్-అనూష, కుమారుడు,కుమార్తె శశాంత్,మన్వితలు ఈ ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరం అన్నారు.ఈ క్రమంలో రమేష్ తల్లిదండ్రులకు తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అన్నీ విధాలుగా అండగా నిలుస్తున్నదని తెలియజేశారు.ఎంతో సంతోషంతో టూర్ ముగించుకుని తిరుగు ప్రయాణంలో హైదరాబాద్ నుండి బస్సులో బెంగుళూరుకు వస్తుండగా మార్గ మధ్యంలో ఈ



ఘోర ప్రమాదం జరగడం అందరినీ కలిచి వేసిందన్నారు.ప్రమాదంలో దుర్మరణం పాలైన గోళ్ళ రమేష్ కుటుంబ సభ్యుల పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు వంశీ తెలిపారు.గోళ్ళ రమేష్ కుటుంబానికి సంతాపం ప్రకటిస్తున్నామన్నారు. బస్సు ప్రమాదం విషయం తెలిసిన వెంటనే స్పందించిన భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు,ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్,నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు స్వయంగా గోళ్ళవారిపల్లి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబానికి ఓదార్పును ఇవ్వడంతో పాటు ఆర్ధికసాయం అందజేయడం గొప్ప విషయమన్నారు.అదే విధంగా ప్రమాదంలో దుర్మరణం పాలైన రమేష్ దంపతులకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండటంతో వారికి ఇన్సూరెన్స్ క్లెయిమ్ దిశగా యువనేత,మంత్రి నారా లోకేష్ బాబు కృషి చేయడం అభినందనీయం అన్నారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఎప్పుడు ఏ ఆపద వచ్చినా పార్టీ కొండంత అండగా ఉంటుందనే భరోసాను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే కాకర్ల సురేష్ లు కల్పించారని యువనేత నాదెళ్ల వంశీ పేర్కొన్నారు.

# అర్హులైన గిరిజనులకు ఇళ్లు నిర్మిస్తాం



అర్హులైన గిరిజనులకు ఇళ్లు నిర్మిస్తామని హౌసింగ్ ఏఈ శరత్ బాబు తెలిపారు. ఆదివారం మనుబోలు మండలం బద్దెవోలు పంచాయతీలోని పల్లిపాలెం గ్రామంలో గిరిజనుల ఇళ్ల నిర్మాణం కోసం సర్వే నిర్వహించారు. ఇటీవల జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆ గ్రామాన్ని తుఫాన్ నైపద్యంలో పరిశీలించారు. ఆ సందర్భంలో తమ ఇళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని అందులో ఉండలేకపోతున్నామని ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు. దీనితో స్పందించి సర్వే చేసి ఇళ్లు కావలసిన గిరిజనుల పేర్లను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. వారందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. దీనితో హౌసింగ్ అధికారులు సర్వే చేశారు. ఈ సర్వేలో పంచాయతీ కార్యదర్శి దేవసేన ఉన్నారు.

# కార్తిక సోమవారం సందర్భంగా సూక్ష్మ శివలింగం



కార్తీక మాసం మొదటి సోమవారం పురస్కరించుకొని సూక్ష్మ కళాకారుడు ఆలూరు రాము సూక్ష్మ శివలింగాన్ని తయారుచేసి అబ్బురపరిచాడు. మనుబోలు గ్రామపంచాయతీ నందలి యాచవరం గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు ఆలూరు రాము పండగలు ,పర్వదినాలను పురస్కరించుకొని ఆయా సందర్భాలను సంబంధించి కళాఖండాలను తయారు చేయడం అలవాటు. ఈ నేపథ్యంలో కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని 0.5 ఎత్తు కలిగిన సూక్ష్మ శివలింగాన్ని కొయ్యతో తయారుచేయడంతో పలువురు అభినందనలు పొందాడు.

# ఘనంగా మిక్కిలినేని గౌతమి జయంతి

- కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం..!
- ఉదయగిరి, కలిగిరి పట్టణాల్లో ఉచిత భోజన శిబిరాలు..
- ప్రజలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

మండల కేంద్రమైన కలిగిరి లోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం యూ.ఎస్.ఏ అట్లాంటా వాస్తవ్యులు మిక్కిలినేని గౌతమి జయంతిని పురస్కరించుకుని, ఆమె జ్ఞాపకార్థంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడింది. సామాజిక సేవా స్ఫూర్తితో, నిరుపేదలు మరియు అవసరమైన వారికి ఉచిత భోజనం అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం




నిర్వహించబడింది. పెద్ద సంఖ్యలో ప్రజలు, స్థానికులు, మహిళలు, పిల్లలు పాల్గొని భోజనం స్వీకరించారు. ఈ మహోత్సవానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా హాజరై, స్వయంగా భోజనం వడ్డించి, ప్రజలతో కలసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తాయి. మిక్కిలినేని గౌతమి జ్ఞాపకార్థం ఇలాంటి సేవలు నిర్వహించడం ఎంతో ప్రశంసనీయమైన విషయం," అని తెలిపారు.కాకర్ల ట్రస్ట్ చారిటబుల్ నిరంతరం ప్రజలకు సేవచేస్తూ, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో అనేక కార్యక్రమాలుచేపడుతున్నందుకు గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు మండల టీడీపి అధ్యక్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి సర్పంచ్ పూసాల వెంగపనాయుడు స్థానిక ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# బొల్లినేని ని అతిథి గృహంలో కలిసిన ప్రముఖులు



తిరుపతిలో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు మరియు ఉదయగిరి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు బొల్లినేని వెంకట రామారావు అతిథి గృహంలో కలిసిన టిటిడి బోర్డు చైర్మన్ బిఆర్ నాయుడు, కిమ్స్ చైర్మన్ ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కిష్టయ్య, తమిళనాడు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు చక్రవర్తి ప్రముఖ బిల్డర్ బొల్లినేని హజరత్ నాయుడు బొల్లినేని హరిబాబు తదితరులు రామారావు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.